# శ్రీ కంచర్ల కేశవరావు

శ్రీ కంచర్ల కేశవరావు 1980 వ సంవత్సరం మార్చి 26 వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీకంగా ఎన్నికై 1981 వ సంవత్సరం ఫిబ్రవరి 24 వ తేదీ వరకు ఆ పదవిలో కొనసాగారు.

వీరు 1939 వ సంవత్సరం డిసెంబరు 13 వ తేదీన హైదరాబాదులో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తత్వశాస్త్రంలో ఎం.ఎ., పి.హెచ్.డి. పట్టాను పొందారు.

వీరు 1978 వ సంవత్సరం జూలై 15 వ తేదీ నుండి 1984 సంవత్సరం జూలై 12 వరకు, 1984 సంవత్సరం నుండి 1985 వ సంవత్సరం మే 31 వరకు హైదరాబాదు పట్టభద్రుల నియోజకవర్గం నుండి శాసన పరిషత్తుకు ఎన్నికైనారు. వీరు 1983-85 సంవత్సరాల మధ్యకాలంలో శాసన పరిషత్తులో ప్రతిపక్ష ఉపనాయకుడిగా వ్యవహరించారు.

వీరు 1981-82 సంవత్సరాల మధ్యకాలంలో శ్రీ టి. అంజయ్య, శ్రీ భవనం వెంకట్రామ్ మంత్రి వర్గాలలో చిన్నతరహా పరిశ్రమలు, విద్యాశాఖ మంత్రిగా పనిచేసారు. విద్యా శాఖా మంత్రిగా పనిచేస్తున్న తరుణంలోనే దేశంలోని తొలి సార్వత్రిక విశ్వవిద్యాలయానికి రూపకల్పన చేసారు. రాష్ట్రంలో రాజీవ్ టెక్నాలజీ మిషన్ కు సారథ్యం వహించారు.

వీరు కొంతకాలము సికింద్రాబాదులోని మహబూబ్ కళాశాలలో అధ్యాపకుడిగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖలో విజిటింగ్ ప్రొఫెసర్‌గాను, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ది పేట్రియాట్ పత్రికలకు ఉప సంపాదకునిగా, డెయిలీ న్యూస్ అనే ఇంగ్లీష్ దినపత్రికకు ఎడిటర్‌గా పనిచేసారు.

శ్రీ కేశవరావు 1975 వ సంవత్సరంలో కలకత్తా రైటర్స్ కాన్ఫరెన్స్ నుంచి జాతీయ విశిష్ఠ పాత్రికేయుడుగా పురస్కారం పొందారు. వీరు 1977 సంవత్సరంలో "నిమజ్జనం" అనే సినిమాను నిర్మించారు. ఈ సినిమా ఉత్తమ జాతీయ చిత్రం అవార్డు గెలుచుకుంది.

శ్రీ కంచర్ల కేశవరావు 2004 వ సంవత్సరం అక్టోబరు ముప్పయ్యవ తేదీ నుండి 2007 వ సంవత్సరం సెప్టెంబరు పదవ తేదీ వరకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేసారు.

వీరు 2006 సంవత్సరంలో రాజ్యసభకు ఎన్నికై రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు.